ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.15.02.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నిర్మాణ రంగంలో హైదరాబాద్ ను నెట్ జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం, పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.
2. కులగణన తర్వాత బీసీ సంక్షేమ ప్రతిపాదనలను వెల్లడించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.
3. బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి.
4. రాష్ట్రంలో 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని , అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని బీఆర్ఎస్ విమర్శించింది.

**GREEN TELANGANA SUMMIT:**

నిర్మాణ రంగంలో హైదరాబాద్ ను నెట్ జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం , పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. హైదరాబాద్ లో ఏర్పాటయిన హరిత తెలంగాణ సదస్సు- Green Telangana Summit లో మాట్లాడుతూ, హైదరాబాద్ ను దేశంలోనే మొదటి కార్బన్ ఉద్గారాల రహిత నగరంగా చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. Confederation of Indian Industry (CII) ఏర్పాటు చేసిన ఈ సదస్సులో అంతకుముందు హైదరాబాద్ లో ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ ని కార్బన ఉద్గారాల రహిత నగరంగా చేసేందుకు కూడా ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నారు.

**MSL**

**CPI: కూనంనేని**

రాష్ట్రంలో కులగణనలో పాల్గొనని వెనుకబడిన వర్గాల వారు తప్పనిసరిగా గ్రామసభల ద్వారా తిరిగి తమ వివరాలను నమోదు చేసుకోవాలని సీపీఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. హైదరాబాద్ లో ఈరోజు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కులగణన తర్వాతే బీసీ సంక్షేమ ప్రతిపాదనలను వెల్లడించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కులగణన తర్వాత వెనుకబడిన కులాల ప్రయోజనాల కోసం ప్రభుత్వం న్యాయపోరాటం చేయాలని సూచించారు. BCల ప్రయోజనాల పరిరక్షణకోసం పార్లమెంటులో అవసరం అయితే చట్టం చేయాలని అన్నారు. ప్రజలకిచ్చిన అనేక హామీల అమలు కోసం ప్రతిపాదనలతో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**MSL**

**SANT SEVALAL JAYANTHI**

రాష్ట్ర వ్యాప్తంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధికారికంగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా , హైదరాబాద్ లోని బంజారా భవన్ లో సంత్ సేవాలాల్ మహరాజ్ కు ఘనంగా నివాళి అర్పించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయా సీతక్క హాజరయిన ఈ ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు. బంజారా గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలను సిద్ధాంతాలనూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గిరిజన మహిళలతో కలిసి సాంప్రదాయ నృత్యంలో మంత్రి పాల్గొన్నారు. పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్ , పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటించింది. బంజార సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులకు ఈ సెలవు వర్తిస్తుంది. కాగా, బంజారా జాతికి ఆధ్యాత్మిక

మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. నిజాం అణచివేత విధానాలపై అణగారిన వర్గాల హక్కులకోసం సేవాలాల్ నిర్భయంగా పోరాటంచేశారని ఒక సందేశంలో పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ అడుగుజాడల్లో నడిచి , ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకుపోవలని ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల బడి తండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. బంజారాల్లో సామాజిక , సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు కొనియాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు బంజరాలకు శుభాకాంక్షలు తెలిపారు.

**MSL, DESK, PTC, SIRICILLA**

**BIRD FLU WATER PROJECT**

హైదరాబాద్ తో పాటు నల్గొండ జిల్లాలోని 500 గ్రామాలకు తాగు నీరు అందించే అక్కంపల్లి జలాశయంలో చనిపోయిన కోళ్లను వేసిన వ్యక్తిని నల్లగొండ జిల్లా దేవరకొండ పోలీసులు ఈ రోజు అరెస్టు చేశారు. పీఏ పల్లి మండలంలోని అక్కంపల్లి జలాశయంలో నిన్న సాయంత్రం కోళ్ల కళేబరాలు కనిపించాయి. బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన కోళ్లను జలాశయంలో పడేశారని పలువురు అనుమానాలు వ్యక్తం చేయడంతో అధికారులు జలాశయం వేసిన చనిపోయిన కోళ్లను బయటికి తీశారు. నీటి నమూనాలను పరీక్షంచడానికి ల్యాబుకు పంపించామని , ప్రజలు ఆందోళన చెందవద్దని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలియజేశారు.

**పీటీసీ, నల్లగొండ**

**KISHAN REDDY**

నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ పేరుతో ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. వరంగల్, ఖమ్మం నల్లగొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు కేంద్ర మంత్రి నల్లగొండలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాల్సిన ఉపాధ్యాయ , పట్టభద్రుల ఎమ్మెల్సీ లు ప్రభుత్వాలకు సలాములు కొట్టే విధంగా తయారయ్యారని, ప్రజల పక్షాన పోరాడే తమ పార్టీ అభ్యర్థులకు ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ సంఘాలతో పాటు , జేఏసీ లు మద్దతు ఇస్తున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**PTC, NALGONDA**

**పెద్దగట్టు జాతర**

రాష్ట్రంలో అతిపెద్ద జాతర్లలో ఒకటిగా గుర్తింపు పొందిన సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల జాతర రేపటి నుంచి ప్రారంభం అవుంది. ఈ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర రేపటి నుంచి 5 రోజుల పాటు కొనసాగుతుంది. ఈ జాతరకు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తారు. కాగా , జాతర సందర్భంగా సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ తెలిపింది.

**డెస్క్**

**CHINNA REDDY**

వనపర్తి జిల్లాలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలనీ బీఆర్ఎస్ నాయకులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లేల చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ ఉదయం వనపర్తిలోని ఆయన నివాసంలో చిన్నారెడ్డిని బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వం

ప్రారంభించిన బైపాస్ రోడ్డు , పాలిటెక్నిక్ కళాశాల , వసతి గృహాల పునరుద్ధరణ నిర్మాణం పనులను పూర్తి చేయాలని కోరామని , దీనికి చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

**PTC, VANAPARTHY**

**BRS-KAVITHA**

రాష్ట్రంలో 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఈరోజు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కారాగారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం సరికాదన్నారు. ప్రజా క్షేత్రంలో కక్ష్యపూరిత రాజకీయాలకు స్థానం లేదన్నారు. ఖమ్మంలో జరుగుతున్న బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొంటున్నారు. కాగా , అంతకముందు చౌటుప్పల్ లో కవిత మీడియాతో మాట్లాడుతూ.... తమను గెలిపిస్తే రీజనల్ రింగు రోడ్డు సమస్య లేకుండా చేస్తామన్న ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి.. అధికారంలో వచ్చి 14 నెలలైనా పరిష్కరించలేదని విమర్శించారు. బాధితులు నిరసనలు చేస్తున్నా ముఖ్యమంత్రి వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించకపోవడం దారణమని , స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతీసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**పీటీసీ, ఖమ్మం, డెస్క్**

**SOUND BYTE –APAAR**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అకాడమిక్ బ్యాంక్ క్రెడిట్స్ (అపార్) గుర్తింపు ప్రక్రియ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చాలా ఉపయోగపడుతుందని వనపర్తి జిల్లాలోని కాశీం నాగర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేగ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ఆకాశవాణి ప్రతినిధి శాంతి సుజీత్ తో మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ : కాశీంనాగర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , డేగ విష్ణు వర్ధన్ రెడ్డి**

**పీటీసీ, వనపర్తి**

**ఉపాధ్యాయులకు నోటీసులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని పల్లెపహాడ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సమయపాలన పాటించని ముగ్గురు ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేసినట్లు డీఈవో కార్యాలయ ఏడీ ఎన్. ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించడానికి నిన్న ఉదయం ఆయన పాఠశాలకు వెళ్ళగా , ఒక ఉపాధ్యాయుడు మాత్రమే సకాలంలో హాజరైనట్లు పేర్కొన్నారు.

**పీటీసీ, యాదాద్రి భువనగిరి**

**WANAPARTHY COLLECTOR**

ఈసారి పదో తరగతి పరీక్షలలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను తన ఇంటికి భోజనానికి ఆహ్వానిస్తానని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆ జిల్లాలోని చిట్యాల గ్రామంలో ఉన్న జ్యోతిభాపులే గురుకుల పాఠశాలలో కలెక్టర్ నిన్న రాత్రి బస చేశారు. ఆహార నాణ్యత , వసతి సౌకర్యాలను పరిశీలించి , విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

**పీటీసీ, వనపర్తి**